www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -52 గురువారం 22 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545


## పాక్‌కు బుద్ధి చెప్పడంలో

# మోడీ ఫెయిల్

-రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్



హైదరాబాద్:**ప్రజావినికిడి** ట్రంప్ ఒ త్తిడికి మోడీ ప్రభు త్వం లొంగిపోయిందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పహల్గాం దాడి త ర్వాత దేశం అంతా ముక్త కం ఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని, కానీ, పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పడం లో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని సి ఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుం డా మోడీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని, గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీ ధుల్లో తిప్పుతున్నారని ఆయన విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మిగతాది 2లో...



## మావోయిస్టు అగ్రనేత

# ఎన్‌కౌంటర్

### ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు

### మొత్తం 27 మంది మావోయిస్టులు హతం



- ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...
- కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన
- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి
- కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు

2లో.





## కేంద్రంపై కోర్టుకెక్కిన

# తమిళనాడు

- ఎన్ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ
- రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చేసేలా ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్
- త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

2లో

## రక్తమోడిన

# రహదారులు

- కర్నాటకలో అదుపు తప్పిప్రైవేట్ ట్రావెల్స్ బస్సునుఢీకొన్న కారు
- గద్వాలకుచెందిన ఐదుగురు మృతి
- మృతుల్లో నలుగురు ఒకేకుటుంబానికి చెందిన వారు
- హయత్‌నగర్ సమీపంలోడిసిఎంను ఢీకొన్న కారు

2లో



## ప్రజా సమస్యల నుంచి

# దృష్టి మరల్చేందుకే

### కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

- కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం

హైదరాబాద్,**మే21ప్రజావినికిడి:** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారుమిగతాది 2లో...





# నెలాఖరులోగా

## రుతుపవనాల రాక

- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం


## కుంకీ ఏనుగులు

# వచ్చేశాయి



### పవన్ కల్యాణ్ కు కర్నాటక సిఎం పత్రాలు అందజేత

- బెంగుళూరులో అప్పగింతల కార్యక్రమం
- తొలి విడతగా అయిదు కుంకీలు స్వీకరణ
- కర్నాటక ప్రభుత్వానికి థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్



బెంగళూరు:**మే21ప్రజావినికిడి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి ఫలించింది.. రాష్ట్రంలో పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు, ఊళ్లపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ.. ఎంతో మంది రైతుల, ప్రజల ప్రాణాలు తీసిన ఏనుగులను కట్టడి చేసేందుకు కర్నాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించే ప్రయత్నంలో ఆయన విజయం సాధించారు.

మిగతాది 2లో....

# అమ్మవారికి సారె

## సమర్పించిన చంద్రబాబు దంపతులు

ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న



2లో

# పాక్‌కు బుద్ధి చెప్పడంలో మోడీ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విగ్రహానికి పూలమాల వేసి సిఎం రేవంత్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకి సొంతమని ఆయన అన్నారు.

1971 పాకిస్తాన్ పై ఇందిరాగాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. పాక్‌ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారన్నారు. భారత్‌పై తీవ్రవాద ముసుగులో పాక్ దాడి జరిపితే ఇందిరాగాంధీ తెగువ చూపారన్నారు. దాదాపు 54 ఏళ్ల తర్వాత ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని ఆయన అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సిఎం రేవంత్ అన్నారు. గొప్పల కోసం బిజెపి పార్టీ తమ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోడీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని ఆయన విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను%పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోడీ గొప్పల కోసం



పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నిలిచింది తెలంగాణ ప్రభుత్వమని క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన పనికి అభినందించడానికి కిషన్‌రెడ్డికి నోరు కూడా రాలేదని ఆయన విమర్శించారు. తన చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు కిషన్‌రెడ్డి రాహుల్‌గాంధీపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాశారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేస్తున్నారని, ఈ రోజు దేశం అంతా ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు రాజీవ్‌గాంధీని విమర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సిఎం చెప్పారు. దేశరక్షణ కోసం భారత జవాన్‌లకు అండగా నిలబడుతామని, దేశ సమగ్రత విషయంలో తాము రాజకీయాలు చేయమని, దేశ భద్రతకు తాము కట్టుబడి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# అగ్రనేత ఎన్ కౌంటర్

**ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...**

**కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన**

**మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి**

**కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు**

**నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా**

**2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం**





నారాయణపూర్ **మే21ప్రజావినికిడి:**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు, వారిలో బసవరాజు కూడా ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారని ఆయన తెలిపారు. బసవరాజు తలపై రూ.1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నాడని ఉదయం నుంచి ఇప్పటివరకు అనే కథనాలు వచ్చినప్పటికీ, అమిత్ షా చేసిన తాజా ప్రకటనతో ఆయన మృతి విషయం నిర్ధారణ అయింది.

**నక్సలిజం నిర్మూలనలో కీలక విజయం: అమిత్ షా**

ఈ ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, "నక్సలిజం నిర్మూలన దిశగా సాగుతున్న పోరాటంలో ఇదొక మైలురాయి లాంటి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా భావించే నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు" అని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం ఇదే మొదటిసారని అమిత్ షా తెలిపారు. భద్రతా దళాల సాహసోపేత చర్యలను ఆయన అభినందించారు. "ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కలిపి 54 మంది నక్సలైట్లు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా తన ఎక్స్ పోస్టులో వివరించారు.

# రక్తమోడిన రహదారులు



గద్వాల **మే21(జర్నలిస్ట్ వార్త):**
కర్ణాకట రాష్ట్రం విజయపుర జిల్లా మనగూలి సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదం లో ఐదుగురు మృతి చెందారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ బీసీ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన భా స్కర్(40) భార్య పవిత్ర(38) కొడు కు అభిరా మ్(12), కూతురు జ్యోష్ణ(14) మృతి చెందా రు. కారు డ్రైవర్ కూడా ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరొక బాలుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాల మేరకు గద్వాల పట్టణం బీసీ కాలనీకి చెందిన భాస్కర్ కెనరా బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. కర్ణాటక లోని కుర్తికి కెనరా బ్యాంక్‌లో ప్రస్తుతం వర్క్ చేస్తున్నాడు. ఇటీవలే ఆయన హైదరాబాద్‌కు బదిలీ అయ్యాడు. బుధవారం తెల్లవారుజామున భాస్కర్‌తో పాటు ఆయన భార్య పవిత్ర, కొడుకులు అభిరామ్, ప్ర వీన్, కూతురు జ్యోష్ణతో కలిసి కర్ణాటకలోని మురుడేశ్వర్ దేవాలయానికి దైవ ద ర్శనానికి బయల్దేరారు. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో కారు అదుపుతప్పి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో భాస్కర్, పవిత్ర, జ్యోష్ణ, అభిరామ్‌తో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. పదేళ్ల బాలుడు ప్రవీన్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం వారి ఇంటి దగ్గర తల్లి ఉషేనమ్మ మాత్రమే ఉన్నది. డెడ్ బా డీలను తీసుకొచ్చేందుకు బంధువులు సంఘటన స్థలానికి తరలివెళ్లారు. అతి వేగంతో కా రు డిసిఎంను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం హ యత్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపిన వివరా ల ప్రకారం%ౌ%. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌కు చెందిన పిన్నింటి శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చంద్రసేనారెడ్డి (24) డిగ్రీ పూర్తి చేశా డు. చుంచు జంగారెడ్డి కుమారుడు చుంచు వర్శిత్‌రెడ్డి (23) విద్యార్థి, చుంచు శ్రీనివాస్‌రెడ్డి కు మారుడు చుంచు త్రినాథ్‌రెడ్డి (24), ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్‌రెడ్డి (24 ) నలుగురు కలిసి స్కోడా కారు ఎంహెచ్ 02 డిజి 0771లో మంగళవారం రాత్రి పెద్ద అంబర్‌పేట్‌లోని ఓ రిసెప్షన్‌కు వెళ్లారు. తిరిగి అక్కడి నుండి ఉప్పల్ నారపల్లిలో ఉన్న వ్యవసాయ క్షే త్రం వద్ద రాత్రి గడిపారు. బుధవారం ఉదయం తెల్లవారు జామున నారపల్లి నుండి కుంట్లూర్‌కు ఇంటికి తిరుగు ప్రయాణంలో కుంట్లూర్ వద్ద అ తి వేగంతో డిసిఎం టిఎస్ 07 యుకే 2664 కుం ట్లూర్ నుండి పసుమాములకు వెళుతున్న డిసిఎంను కారు అతివేగంతో ఢీకొట్టడంతో కారులో ఉన్న చంద్రసేనా రెడ్డి, వర్శిత్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి అ క్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలై న పవన్‌కళ్యాణ్‌రెడ్డిని హయత్‌నగర్ సన్‌రైజ్ అసపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వా రసులను కోల్పోయిన మూడు కుటుంబాలు గుం డె పగిలేలా రోదించడంతో అందరిని కంటతడి పె ట్టించాయి. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రె డ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యా మ మల్లేష్ హాజరై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించారు.

# పాలమూరు-రంగారెడ్డిలపై సిబిఐ విచారణ - నాగం కేసును కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ,**మే21ప్రజావినికిడి:**
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్సు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు. 'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు. బీహెచ్‌ఈఎల్? కూడా ఇందులో ఫిర్యాదు చేయలేదని, ఏదో ఒక డాక్యుమెంట్ తెచ్చి కేసులు వేస్తున్నారని సుప్రీం కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

# కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

**ఎన్‌ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ**

**మే21ప్రజావినికిడి:**
జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

# ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే

(మొదటి పేజీ తరువాయి)

.దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

------

# ఎగ్జిబిటర్లతో కుదరని సయోధ్య

## థియేటర్ల మూసివేతకే మొగ్గు

హైదరాబాద్,:**మే21ప్రజావినికిడి:** ఆంధ్ర- తెలంగాణ ఎగ్జిబిటర్లు ఆందోళన ఉధృతం అవుతుంది. రెంటల్ బేసిస్‌లో షోలు ప్రదర్శించలేమని, పర్సంటేజ్ విధానంలో అయితేనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో సినిమాలు నడిపిస్తామని ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పడంతో చర్చలు జరుగుతున్నాయి. నిర్మాతలకు, ఎగ్జిబిటర్లకి మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో బుధవారం ఫిలిం ఛాంబర్ పెద్దలతో ఎగ్జిబిటర్లు జరిపిన భేటీ ముగిసింది. ఈ భేటీలో నిర్మాతలు-ఎగ్జిబిటర్లు మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. థియేటర్లలో సింగిల్ స్క్రీన్?ల వల్ల వచ్చే నష్టాలను చెప్పుకొచ్చారు ఎగ్జిబిటర్లు. నిర్మాతలతో మాట్లాడి లాభాల్లో వాటా ఇప్పించాలని ఫిలిం ఛాంబర్ పెద్దలను విన్నవించుకుంటున్నారు. నేడు సినీ నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు, నాగ వంశీ, రవి తదితరులతో ఫిల్మ్ ఛాంబర్ భేటీ అయింది. మే24 లోపు పూర్తిస్థాయిలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య భేటీ ఉండనుందని ఫిలిం ఛాంబర్ నిర్ణయించింది. అయితే, ఈ మీటింగ్‌లో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నట్టే ఫస్ట్ వీక్ లాభాల్లో వాటాని కేటాయిస్తారా? లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరి ఎగ్జిబిటర్ల డిమాండ్?ను నిర్మాతలు ఏ విధంగా స్వాగతిస్తారనే ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం థియేటర్ల బంద్ ఎంత వరకు కరెక్ట్ అనే వాదన మరో పక్క వినిపిస్తోంది. జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. అద్దె విధానంలో సినిమాలను ప్రదర్శించలేమని, మల్టీప్లెక్స్?లకు చెల్లించినట్లు పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలను ప్రదర్శిస్తామని నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్ల తీర్మానించిన విషయం తెలిసిందే.

# అమ్మవారికి సారె సమర్పించిన చంద్రబాబు దంపతులు

**ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్నారు. తన భార్య నారా భువనేశ్వరితో కలిసి ఆయన ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కుంకీ ఏనుగులు వచ్చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరులోని విధాన సౌధాలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డి కె శివకుమార్ లు ఆంధ్రప్రదేశ్‌కు అయిదు కుంకీ ఏనుగుల కు సంబంధించిన పత్రాలను ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు అందజేశారు.. అలాగే ఆ అయిదు ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం తరఫున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, అటవీ పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అప్పగించారు. ఆ ఏనుగులకు రంజని, దేవా, కృష్ణా, అభిమన్యు, మహేంద్రగా నామకరణం చేశారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతామన్నారు పవన్

### కుంకీ ఏనుగులు ఏం చేస్తాయ్?

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. కాగా, ఎపిలో ఏనుగుల గుంపులు పంట పొలాలు ధ్వంసం చేయడం, కొన్ని సందర్భాల్లో మనుషులు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఈ సమస్యల నివారణకు కుంకీ ఏనుగులు అవసరం. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ నుంచి కుంకీ ఏనుగులు పొందేందుకు పవన్ కళ్యాణ్ కొన్ని నెలల క్రితం బెంగళూరు వెళ్ళి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రులతో సమావేశమై తమ రాష్ట్రంలోని సమస్యను వివరించారు. తమ రాష్ట్రం నుంచి ఆరు కుంకీ ఏనుగులు పంపేందుకు అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. వాటిని ఈ రోజు అప్పగించడం విశేషం.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 22 మే 2025



# సరస్వతీ పుష్కరాలలో పోటెత్తిన భక్తులు

## -ఆధ్యాత్మికతను చాటిన సరస్వతీ పుష్కరాలు





**కాళేశ్వరంమే21ప్రజావినికిడి:**

త్రివేణి సంగమంలో బుధవారం పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్త్యం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి. మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌడ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్థానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే భౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్థానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షిణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది.

### ఏడో రోజున..

పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆధ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత.

గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిద్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

### అక్కడ అలా ఇక్కడ ఇలా...

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చార్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

# రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

## ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే -తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్

**న్యూఢిల్లీ,మే21ప్రజావినికిడి:** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక



నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ·రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ·రాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

# బలూచీ పేలుడులో భారత్ హస్తం


## పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన ఇండియా

**న్యూఢిల్లీ,మే21ప్రజావినికిడి:** బలోచిస్థాన్‌లో పాఠశాల బస్సు లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడిలో పలువురు చిన్నారులు మృతి చెందారు. అయితే ఈ విషయంలో భారత్ ప్రమేయం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. సొంత వైఫల్యాల నుంచి ప్రపంచ దృష్టిని మరల్చే ప్రయత్నంలో భాగంగా ఈ ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. అంతేకాకుండా స్థానిక సమస్యలకూ భారత్‌ను నిందించడం దాయాది దేశానికి అలవాటుగా మారిందని మండిపడింది.'ఖుజ్దార్‌లో చోటుచేసుకున్న దాడిలో భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నాం. అటువంటి ఘటనల్లో మరణించిన వారికి భారత్ సంతాపం తెలిపింది. అయినప్పటికీ.. సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం తోపాటు ఉగ్రవాదానికి అంతర్జాతీయ కేంద్రంగా పేరుగాంచిన వారు, ప్రపంచ దృష్టి మరల్చేందుకు ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారు. వారి అంతర్గతంగా ఉన్న అన్ని సమస్యలకు భారత్‌ను నిందించడం పాక్‌కు పరిపాటిగా మారింది' అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచాన్ని మోసగించేందుకు పాక్ చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలు విఫలం అవుతున్నాయని అన్నారు. బలోచిస్థాన్‌లోని ఖుజ్దార్ ప్రావిన్స్‌లో ఓ పాఠశాల బస్సును లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. 38 మంది తీవ్రంగా గాయపడ్డారు. అక్కడి వేర్పాటువాద గ్రూపులు ఈ దాడికి పాల్పడివుండవచ్చని అనుమానిస్తున్నారు.

# టీకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు...

**హైదరాబాద్,:మే21ప్రజావినికిడి:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈ నోటీసులు పంపినట్లు సమాచారం. పార్టీలో ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై చర్చించాలని, బహిరంగంగా ఆరోపణలు చేయడం, నిరసనలకు దిగడం సరికాదని



అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో, సునీతా రావు తన వైఖరిపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిర్దేశిత గడువులోగా సమాధానం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు సమాచారం.కొద్ది రోజుల క్రితం సునీతా రావు, గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాంబర్ ఎదుట కొందరు మహిళా నాయకులతో కలిసి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని, వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళలకు తగిన వాటా దక్కడం లేదని, పార్టీ నాయకత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా, మహేష్ గౌడ్ తన బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి.

అధికార పార్టీలో ఉంటూ, పార్టీ కార్యాలయంలోనే టీపీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగడాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సునీతా రావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పాక్‌లో నన్ను పెళ్లి చేసుకో

## దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత -ట్రావెల్ జో పేరుతో పర్యటనలు

## పాక్ హైకమిషన్ కార్యాలయంలో డానిష్‌తో సంబంధాలు

## జ్యోతి మల్హోత్రా విచారణలో విస్తుపోయే నిజాలు



**న్యూఢిల్లీమే21ప్రజావినికిడి:**

గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

# కుంట్లూరు లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

**దిగ్ర్బాంతి వ్యక్తం చేసిన బర్రె రాజ్ కుమార్.. - అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణం. - రోడ్డు వెడల్పు విస్తరణ చేపట్టాలి..**



**ప్రజావినికిడి, (ఎల్బీనగర్):మే 21,**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరు గ్రామంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా,ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరులో పసుమాముల నుండి వస్తున్న స్కోడా కారు లోని నలుగురు వ్యక్తులు ఎదురుగా వస్తున్న డీసీఎంను బలంగా ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన నలుగురు ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.ఈ ప్రమాదంలో పిన్నింటి చంద్రసేనా రెడ్డి(24),చుంచు త్రినాధ్ రెడ్డి (24),చుంచు వర్షిత్ రెడ్డి (23) మృతి చెందారు.అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని కారులో ఇరుక్కుపోయిన వ్యక్తి ని సమీప ఆసుపత్రికి తరలించారు పోస్టార్టం నిమిత్తం మృతి చెందిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### దిగ్ర్భాంతి వ్యక్తం చేసిన బర్రె రాజ్ కుమార్

ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం పట్ల బర్రె రాజ్ కుమార్ తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అధికారులు గ్రామంలో రోడ్డు విస్తరణ చేపట్టి రోడ్డు ఇరువైపులా ఉన్న డబ్బాలు,దుకాణాలు తీసివేయాలని రాజ్ కుమార్ సూచించారు.
ఈ రోడ్డు విస్తరణలో పార్టీలకు అతీతంగా ఏలాంటి భేషజలాలకు పోకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.అదేవిధంగా టర్నింగ్ ల వద్ద హెచ్చరిక బోర్డ్ లు డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో అనేకసార్లు ప్రమాదాలు జరిగిన కూడా అధికారులు స్పందించలేదని ఎన్నోసార్లు కమిషనర్ ను కూడా కలవడం జరిగిందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు విస్తరణ చేపట్టాలన్నారు.
ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగడం వెనుక తల్లిదండ్రుల యొక్క నిర్లక్ష్యం ఎంతో ఉందని పిల్లలపై కనీస శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఇలాంటి రోడ్డు ప్రమాదాల వల్ల పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. పిల్లలను క్రమశిక్షణతో ఉంచి సరైన మార్గంలో పెట్టాలన్నారు. కుంట్లూరు గ్రామంలో జరిగిన సంఘటన యావత్ దేశ ప్రజలను కలిసి వేసిందని ధ్రిగ్భాంతి వ్యక్తం చేశారు.ఇలాంటి రోడ్డు ప్రమాదాలు సంఘటన పునారావృత్తం కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.అని అన్నారు.



# బ్రేవరీ ఆఫ్ హనుమాన్ అనేకథల పుస్తకమును ఆవిష్కరించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** "బ్రేవరీ ఆఫ్ హనుమాన్" అనే బాలల సాహిత్యము ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు.అత్యంత చిన్న వయస్సులో రచనకు ప్రేరణగా మారిన రచయితను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి అతి చిన్న వయసు అయిన రచయిత ఆర్య(8 సంవత్సరాలు) కొత్త కృషిని అభినందించారు.ప్రతి ఒక్కరు రోజూ ఓ పుస్తకం,నవలలు చదవాలని ఆయన సూచించారు.తన వయసు పరిమితి కారణంగా లేఖరిగా తన తండ్రి అరుణ్ వ్యవహరించారు అని యువ రచయిత తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే అతి చిన్న వయస్కుడైన రచయితగా తన కుమారుడిని గుర్తించాలని రచయిత తండ్రి కోరుకున్నారు.ఈ పుస్తకం బ్రీ బుక్స్.కామ్ వేదికలో అందరికి అందుబాటులో ఉందని రచయిత పేర్కొన్నారు.

# ఘనంగా అసంఘటిత రంగ కార్మికుల రాష్ట్రస్థాయి సదస్సు




**ప్రజావినికిడి, (ముషీరాబాద్):**
నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ నాస్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత-చట్టబద్ధత గురించి రాష్ట్ర స్థాయి సదస్సుకార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.ఈ సదస్సు కార్యక్రమంలో ప్రకృతి వైపరీత్యాలు వాతావరణంలో సంభవించే మార్పుల వల్ల వ్యవసాయ కూలీలపై ఏర్పడే ప్రభావం గూర్చి వ్యవసాయ కూలీలు చిన్న,సన్నకారు రైతుల సమస్యలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ అలెన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ జాతీయ కన్వీనర్ పోగురి చెన్నయ్య,జయ వింధ్యాల, ప్రముఖ న్యాయవాది పాలమూరు మైగ్రేషన్ లేబర్ యూనియన్మట్టగల్ల వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ కల్లెపు చంద్రశేఖర ప్రసాద్,తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫూల్రామ్ రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు లక్ష్మీకాంతమ్మ,సంస్థ ప్రతినిధులు బి.నాగన్న,తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ మల్లెపాగ శ్రీనివాసులు,ఇందిరా, రేణుక,శ్రీశైలం,సాయి కిరణ్,కవిత,అశోక్ కుమార్ రాజు,జ్యోతి తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ శోభ యాత్ర లో అధిక సంఖ్యలో పాల్గొందాం

## శోభ యాత్రను ను విజయవంతం చేద్దాము

### నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కి ఆహ్వానం అందించిన బజరంగ్ దళ్ నేతలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ వీరహనుమాన్ జన్మోత్సవం సందర్భంగా శోభ యాత్ర ఆహ్వానము నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కి అందించారు.ఈ సందర్భముగా బైక్ స్టిక్కర్ వాల్ స్టిక్కర్ ను వారికి అందించారు.ఈ సందర్భముగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ హనుమాన్ శోభ యాత్ర మన షాద్ నగర్ పట్టణంలోతేది: 22-05-2025 గురువారం సా"04:00గం"లకుపట్టణంలోని కన్యక పరమేశ్వరి దేవాలయం నుండి పెద్ద జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు నిర్వహించడం జరుగుతుంది.కావున హిందూ బంధువులు అందరూ అధిక సంఖ్యలో తరలి వచ్చి హిందూ ఐక్యతను చాటగలరని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా సురక్ష ప్రముఖ్ ప్యాట వంశీప్రఖండ సంయోజక్ రోళ్ల గిరివి హెచ్ పి హన్మంత్ రెడ్డిపట్టణ సంయోజక్ వినయ్ కుమార్ పట్టణ కార్యదర్శి వాద్యాల హృషీకేశ్ పట్టణ కోశాధికారి దిలీప్ రెడ్డి హిందూవాహిని పట్టణ అధ్యక్షులు రాఘవేందర్ కో కన్వీనర్ ఉడుత అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బడిని బలోపేతం చేయాలి

## శిక్షణ శిబిరంలో ఏఎస్పీడీ రమేష్



ప్రజావినికిడి,(కొత్తూరు):ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు తరగతి గదుల్లో సాంకే తికతను జోడించి విద్యాభోదన చేస్తూ ఉపాధ్యా యులు ఆదర్శవంతం కావాలని ఏఎస్పీడీ రమేష్ అన్నారు.కొత్తూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ శిబిరం ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఏఎస్పిడి రమేష్ మాట్లాడుతూ,ఉపాధ్యాయులు ప్రేరణాత్మకంగా ఉండడంతో పాటు,బాష బోధన లక్ష్యాలు,పాఠ్య ప్రణాళికల్లో నాణ్యమైన బోధనతో విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.జీవన నైపుణ్యాలు, విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంగూర్ నాయక్,మండల ఉపాధ్యాయులు,మండల ఆర్పీలు,సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన

## ఎసిపి సిహెచ్ రంగస్వామి, ఆయన బృందానికి అభినందనలు

### -అభినందించిన డిజిపి జితేందర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కడ్తాల్ పోలీస్ స్టేషన్ కేసును పరిష్కరించడంలో ఏసీపీ సిహెచ్ రంగస్వామి,మరియు ఆయన బృందం చేసిన కృషిని డీజీపీ జితేందర్ ఐపీఎస్ అభినందించారు.కడ్తాల్ పోలీస్ స్టేషన్ ( క్రైమ్. నం. 130/24)లో సెక్షన్ 302, 202, 364, 120%దీ% ఐపీసీ, మరియు ఎస్సీ / ఎస్టి చట్టంలోని 3(2)(%ఎ%) కింద నమోదైన దారుణ హత్య కేసును గుర్తించి పరిష్కరించడంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు ఎన్. సిహెచ్ .రంగస్వామి, ఏసీపీ షాద్నగర్, అప్పటి సీఐ శివ ప్రసాద్, ఎస్సై వర ప్రసాద్, అలాగే హెూంగార్డ్ పాండు నేతృత్వంలోని బృందాన్ని డీజీపీ జితేందర్ ఐపీఎస్ ఈరోజు అభినందించారు.ఈ బృందం యొక్క అంకితభావం,వృత్తి నైపుణ్యం న్యాయం పట్ల నిబద్ధత ప్రశంసనీయం. దర్యాప్తు పురోగతి మరియు ఫలితం పట్ల డీజీపీ జితేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు

## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో

# మున్సిపల్ అధికారి హల్ చల్

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా**

**ప్రభుత్వ అధికారి అనధికార కార్యక్రమంలో పాల్గొనడం దేనికి నిదర్శనమని పట్టణవాసులు మండిపాటు**




**ప్రజావినికిడి,( షాద్ నగర్):**
ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వపరమైన, శాఖ పరమైన సేవలను అందించవలసిన అధికారులు అధికార పార్టీకి దాసోహం అవుతున్నారు. నిబంధనలను సైతం తుంగలో తొక్కి ఓ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించేందుకు విసుక్కునే అధికారి పార్టీ కార్యక్రమంలో మాత్రం అన్ని తానై హల్చల్ చేసిన తీరును పట్టణవాసులు తప్పు పడుతున్నారు. షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తోపాటు పార్టీ ప్రధాన నాయకులు హాజరై ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ముందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదిలా ఉంటే అనధికార కార్యక్రమాలకు దూరంగా ఉండవలసిన షాద్ నగర్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఓ కార్యకర్తల వ్యవహరించారని పట్టణ వాసులు మండిపడుతున్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన అధికారులు, ప్రభుత్వ నిబంధనలను సైతం పట్టించుకోకుండా అధికార పార్టీకి దాసోహం అనే రీతిలో ఓ అధికారి వ్యవహరించడం దేనికి నిదర్శనమని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు పార్టీల కార్యక్రమాలలో పాల్గొంటే ప్రజల సమస్యలను ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ శాఖల అధికారులు పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉండి ప్రజలకు దగ్గరగా ఉండాలని కోరుతున్నారు. వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ అధికారి పాల్గొన్న తీరును సైతం అధికార పార్టీ నాయకులు చర్చించుకున్నారని పలువురు వాపోయారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
మున్సిపాలిటీ లో 1,2,10,11,13,14,15 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది అని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సునీత,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ కౌన్సిలర్ శ్రావణి నేతలు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్,శ్రీకాంత్ రెడ్డి, జ్రుమద్ ఖాన్,అందే మోహన్ ముదిరాజ్, ఇబ్రహీం,మురళి మోహన్,కొప్పునూరి ప్రవీణ్, మాధువలు,బాలరాజు గౌడ్, సీతారాం,నవీన్,ఖదీర్,మంగ అశోక్,నీరటి వాసు,మన్నే రవి, రాజు, మనీష్,అన్వర్,శివ కుమార్, మొహమ్మద్,సాయి వంశీ,గంగానమోని సత్తయ్య,ముబారక్ అలీ ఖాన్,లడ్డు,బచ్చులి నరేష్,రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజావినికిడి,(షాద్ నగర్):భారతదేశ మాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలోనీ ఫరూఖ్ నగర్ బాలికల పాఠశాల వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ,దేశం లో సాంకేతిక విప్లవం రావాలని నూతన శకానికి శ్రీకారం చుట్టారన్నారు.18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలలోమార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,, రఘు నాయక్, జ్రుమద్ ఖాన్,అందే మోహన్,సాయి వంశీ, హరినాథ్ రెడ్డి, ఇబ్రహీం,మురళి మోహన్,కొప్పునూరి ప్రవీణ్,రాజేష్ గౌడ్,ఖదీర్, మాధువలు,అర్జున్, సీతారాం,నవీన్,ఖదీర్,మంగ అశోక్,నీరటి వాసు,మన్నే రవి, రాజు,గంగమోని సత్తయ్య,సాయి కుమార్,శేకారప్ప,రవితేజ,ముబారక్ అలీ ఖాన్,బచ్చులి నరేష్, విగ్నేష్ రెడ్డి,శంకర్, మహమ్మద్,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

## ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు -జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ మే 21 ప్రజావినికిడి:**
దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు



కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.

సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

# స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేశారు

## జగన్ ప్రభుత్వం నిర్వాకంపై అనగాని విమర్శలు

బాపట్ల,**మే 21 ప్రజావినికిడి:**
గత జగన్ ప్రభుత్వంలో అప్పులు తెచ్చి వివిధ స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసి వారి జేబులు నింపుకున్నారని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రెవెన్యూ శాఖలో భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. అటవీ, పేదల భూములను దోచుకున్నారని.. వీరందరీపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అన్నిరకాల దోపిడీ



జరిగిందని అన్నారు. మరోసారి అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం లేకుండా వ్యవస్థలన్నీ ప్రక్షాళన చేస్తున్నామని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా కష్టాలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పర్టీ కార్యకర్తలు కూడా సంతోషంగా ఉండేలా కచ్చితంగా చూసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పార్టీ కార్యకర్తలంతా కష్టకాలంలో పార్టీకి రక్షణకవచంలా నిలిచారని అన్నారు. పార్టీ కార్యకర్తల మనస్సుల్లో ఎప్పుడూ తనకు స్థానం ఉండాలనేది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలే తన కుటుంబ సభ్యులని.. వారి తర్వాతే తనకు ఎవరైనా అని ఉద్ఘాటించారు. కార్యకర్తలను మించి తనకెవ్వరూ ఆత్మీయులు లేరని చెప్పారు. కూటమిలో ఉన్న పార్టీల్లోని కార్యకర్తలకూ ఏదోక సమయంలో తప్పకుండా అవకాశం వస్తుందని, ప్రతి ఒక్కరినీ బాగా చూసుకునే బాధ్యత తమదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ముందు రేపల్లే ప్రాంత అభివృద్ధి ముఖ్యమని.. ఆ తర్వాత పార్టీ కార్యకర్తల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేప్లలె నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చాలని కోరారు. కుప్పం, మంగళగరి, పిఠాపురం నియోజకవర్గాల మాదిరిగా తన నియోజకవర్గం గురించి కూడా అందరూ మాట్లాడుకోవాలని ఆకాక్షించారు. కార్యకర్తల కోసం టీడీపీ పని చేస్తుందని అన్నారు. పల్నాడులో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చామని గుర్తుచేశారు. మన గ్రామాన్ని, మన నియోజకవర్గాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలసి పనిచేద్దామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.

# యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం: కేంద్రం

### మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు

### 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ

### ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు

### అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ

**న్యూఢిల్లీ మే 21 ప్రజావినికిడి:**
దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది. డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని




తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి 'మధ్యస్థం', 'అధికం' లేదా 'అత్యంత అధికం' అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది.దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది.దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది.టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో అరాచక పాలన

## రేషన్ డోర్ డెలిరీ ఆపేయడమేమిటి -ఎంపి మిథున్ రెడ్డి ఆగ్రహం

అనంతపురం,**మే 21 ప్రజావినికిడి:**
రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని,. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర్ఖత్వం అని వైకాపా సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రె అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ̧÷ర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొంది.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

----------------

# అమెరికాలో దారుణం

## భారత సంతతి వ్యాపారి హత్య - తోటి భారతీయుడే హంతకుడు

**న్యూఢిల్లీ మే 21 ప్రజావినికిడి:** ఆమెరికాలో మరో భారత సంతతికి చెందిన వ్యక్తిని హత్య గురయ్యారు. టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో మరో భారతీయుడు అతన్ని బస్సులో హత్య చేశాడు. హెల్త్-టెక్ స్టార్టప్ కంపెనీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతికి ( చెందిన అక్షయ్ గుప్తా.. మే 14వ తేదీన ఓ బస్సులో ప్రయాణిస్తుండా.. వెనక కూర్చున్న మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి అతన్ని హతమార్చాడు. అధికారులు వెంటనే స్పందించి గుప్తాను ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయాడు.ఎలాంటి గొడవ జరగకపోయినా.. జరగకపోయినా.. కండేల్ దాడి చేసినట్లు సిసిటివి దృశ్యాల ద్వారా బయటపడింది. వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు అతనికపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అక్షయ్ గుప్తా తన మామలా కనిపించడం వల్లే అతనిని కత్తితో పొడిచానని కండేల్ చెప్పడం గమనార్హం. పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన అక్షయ్ ఇటీవల తన కొత్త ప్రాజెక్టు కోసం మైక్రోసాఫ్ సిఇవొ సత్యనాదెళ్లను కలిశారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు.

--------------

# విశాఖలో యోగా డే

## అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే

## సిఎం చంద్రబాబు వెల్లడి -యోగా మన వారసత్వ ప్రక్రియ

అమరావతి,**మే 21 ప్రజావినికిడి:**
యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన




కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాలుగైదు రోజుల్లో కేరళను తాకనున్న నైరుతి

## కేరళలోకి ప్రవేశించేలా అనుకూల వాతావరణం

**న్యూఢిల్లీ మే 21 ప్రజావినికిడి:**
మరో నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయి. సాధారణంగా రుతు పవనాలు వచ్చే జూన్ 1వ తేదీ కన్నా చాలా ముందుగానే కేరళను చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) పేర్కొంది. మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ నెల 22



నాటికి కర్ణాటక తీరంలో అల్పపీడనం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ఈ నెల 22 నాటికి అల్పపీడనంగా మారుతుందని, ఆ తరువాత మరింత తీవ్రమవుతుందని ఐఎండి పేర్కొంది. ఈ నెల 24 వరకూ ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలో ప్రవేశిస్తే? దేశమంతటా వర్షాలు ప్రారంభవుతాయి. జులై 8 నాటికి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయువ్య భారతదేశం నుంచి సెప్టెంబర్ 17తో రుతు పనవనాల ఉపసంహరణ మొదలై అక్టోబర్ 15 నాటికి ముగుస్తుంది. రుతుపవనాలు ఈ నెల 27నాటికి కేరళను తాకే అవకాశం ఉందని గతంలో ఐఎండి అంచనా వేసిన సంగతి తెలిసిందే. ఊహించిన విధంగా రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తే.. 2009 మే 23 తర్వాత, రుతుపవనాలు భారత్‌లోకి అతిత్వరగా ప్రవేశం చిన సంవత్సరంగా ఈ ఏడాది నిలుస్తుందని ఐఎండి పేర్కొంది. గతేడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న, 2019లో జూన్ 8న, 2018లో మే 29న రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుందని ఏప్రిల్‌లో ఐఎండి అంచనా వేసింది. ఎల్‌నినో పరిస్థితులు ఉండవని స్పష్టం చేసింది. ఎల్‌నినోతో భారత్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుంది.

# ‘అసుర హననం’..

## ‘హరిహర వీరమల్లు’ మూడో పాట ఆవిష్కరణ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కొక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.






## మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

### కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు  డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్.  'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.

## అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

### విడుదల ప్లాన్ జూలైకి వాయిదా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట.

## ఛాలెంజింగ్ రోల్స్ చెయ్యడం ఇష్టం

### : హీరోయిన్ గీతిక తివారీ..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గీతికా తివారీ, అహింస సినిమా ద్వారా తెలుగులో అడుగు పెట్టింది, గుజరాత్ టైటాన్స్ క్రికెట్ మైదానంలో ప్రకాశిస్తుండగా,దక్షిణ భారత సినిమాల్లో అత్యంత ఆశాజనకంగా ఉన్న కొత్త వ్యక్తులలో ఒకరైన గీతిక తివారీ తన సినిమా ప్రయాణం గురించి తెలుపుతోంది, ఈ ప్రయాణంలో ఆమె సంతానంతో కలిసి నటించడం నటుడు-నిర్మాత ఆర్య బ్యానర్‌లో పనిచేయడం జరిగింది. తన బృందం ద్వారా పంచుకున్న హృదయపూర్వక ప్రతిబింబంలో, ఆమె తన అనుభవాన్ని మరియు ప్రాజెక్ట్ గురించి సంతోషం వ్యక్తం చేస్తోంది.
తెలుగులో నేను చేసిన మొదటి సినిమా ద్వారా దర్శకులు తేజ దగ్గర అనేక విషయాలు నేర్చుకున్నాను, అభిరామ్ దగ్గుబాటితో వర్కింగ్ ఎక్స్పీరియన్స్ మర్చిపోలేనిది.. అలాగే డిడి నెక్ట్ లెవెల్ సినిమా తాజాగా తమిళ్ లో విడుదలై మంచి పేరు తెచ్చిపెట్టింది,  సంతానం నిజంగా 'కౌంటర్ కింగ్'ఆయన సహజత్వం  హాస్య భావం సాటిలేనివి" అని గీతిక పంచుకుంది.తీవ్రమైన షూటింగ్ షెడ్యూల్‌లలో ప్రశాంతంగా దృష్టి కేంద్రీకరించడానికి ఈ అనుభవం తనను ధ్యానం అలవాటు చేసుకోవడానికి ఎలా దారితీసిందో కూడా ఆమె వెల్లడించింది.గీతిక ఆర్యకు తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రాజెక్ట్ అంతటా మద్దతు స్తంభంగా ఆయనను అభివర్ణించింది. “భవిష్యత్తులో ఆర్య సర్‌తో సినిమా చేయడానికి నేను ఖచ్చితంగా ఇష్టపడతాను ఇది నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్న సహకారం.
ఆ పాత్ర గీతికకు ఊహించని విధంగా వచ్చింది. మొదట్లో మరొక సినిమా కోసం యూ కె వెళ్లాలని అనుకున్నా, ఆ ప్రాజెక్ట్‌లో అకస్మాత్తుగా ఆలస్యం కావడం వల్ల ఈ అవకాశం వచ్చింది.
గీతికకు ఈ సినిమాలో ఒక హైలైట్ దెయ్యాన్ని చిత్రీకరించడం,ఆమె కెరీర్‌లో ఇది మొదటిసారి.వింతగా  ఆకర్షణీయంగా ఉండే లుక్‌తో,ఆమె తెరపైకి ఒక ప్రత్యేకమైన ఉనికిని తీసుకువచ్చింది.“ఇది శారీరకంగా మానసికంగా కష్టతరమైనది, ముఖ్యంగా పూర్తి దుస్తులలో రోజుకు 12 నుండి 16 గంటలు గడిపేది” అని ఆమె పంచుకుంది. “కానీ సవాలు ప్రతిఫలదాయకంగా ఉంది.నేను ఎల్లప్పుడూ నా 100% ఇస్తాను మరియు మొత్తం బృందం యొక్క అంకితభావం ప్రతి రోజును ప్రత్యేకంగా చేసింది.
గీతిక తన పరిచయ ప్రసంగంలో “నెంజిల్ కుడి ఇరుకుమ్”అనే పదబంధాన్ని ఉపయోగించినందుకు కూడా ముఖ్యాంశాలలో నిలిచింది. “నేను తమిళంలో లోతైన భావోద్వేగాన్ని వ్యక్తపరచాలనుకున్నాను, మరియు ఆ వాక్యం నాలో ప్రతిధ్వనించింది” అని ఆమె చెప్పింది. “నేను మొదట విజయ్ సర్ నేను ఆరాధించే వ్యక్తి  చెప్పాడని తెలుసుకున్నప్పుడు అది మరింత అర్థవంతంగా మారింది.తమిళ సినిమా దాని ప్రేక్షకుల పట్ల ప్రేమ గౌరవాన్ని చూపించడానికి నేను ఈ పదబంధాన్ని ఉపయోగించాను.ఆఫ్-స్క్రీన్‌లో,గీతిక తన నైపుణ్యాన్ని పెరుగుపరుచుకోవడానికి,నటన,నృత్యం మరియు యాక్షన్‌లో క్రమం తప్పకుండా శిక్షణ పొందేందుకు అంకితభావంతో ఉంది.  “సినిమా నాటక రంగం నాకు నిరంతరం స్ఫూర్తినిస్తాయి.ప్రతి ప్రాజెక్ట్‌తోనూ నేను అభివృద్ధి చెందడానికి నన్ను నేను ముందుకు తీసుకెళ్లడంలో నమ్ముతాను.
ముందుకు చూస్తే, మణిరత్నం ఎస్.ఎస్. రాజమౌళి వంటి ప్రఖ్యాత దర్శకులతో కలిసి పనిచేయడానికి ఆమె ఆసక్తిగా ఉంది. “బలమైన స్క్రిప్ట్లు మరియు ఆకర్షణీయమైన పాత్రలను అందించే చిత్రనిర్మాతలతో కలిసి పనిచేయడానికి నేను ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉంటాను” అని ఆమె చెప్పింది.వివిధ రకాల పాత్రలను అన్వేషించడానికి మరియు తనను తాను సవాలు చేసుకుంటూ ఉండటానికి ఆమె ఉత్సాహంగా ఉంది.గీతిక అజిత్ కుమార్, విజయ్,రజనీకాంత్ మరియు ధనుష్ వంటి పరిశ్రమ దిగ్గజాలను కూడా ఆరాధిస్తుంది, వారి పని ప్రతిరోజూ ఆమెను ప్రేరేపిస్తుంది. “వారి సాటిలేని స్క్రీన్ ఉనికి మరియు విభిన్నమైన పని నాకు స్ఫూర్తినిస్తుంది”అని ఆమె చెప్పింది. “వారితో కలిసి పనిచేయడం ఒక కల నిజమవుతుంది.”

## ఓటీటీలోకి వచ్చేస్తున్న

# ‘రానా నాయుడు 2’




ప్రముఖ నటులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి కలిసి నటించిన వెబ్ సిరీస్ ‘రానా నాయుడు’ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ రెండో సీజన్ జూన్ 13 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మొదటి సీజన్ అనూహ్య విజయం సాధించడంతో, రెండో సీజన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.
2023లో నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో విడుదలైన ‘రానా నాయుడు’ మొదటి సీజన్, వీక్షకుల నుంచి విశేష స్పందన అందుకుంది. ఈ సిరీస్ బ్రేక్‌అవుట్ హిట్‌గా నిలవడంతో, నిర్వాహకులు రెండో సీజన్‌ను మరింత ఉత్కంఠభరితంగా, ఆసక్తికరమైన కథాంశంతో తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరికొత్త హంగులతో సీజన్ 2 రూపుదిద్దుకుంది.
‘రానా నాయుడు’ సిరీస్ ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ సంస్థలు దీనిని నిర్మించాయి. కరణ్ అన్షుమాన్‌తో పాటు సుపర్న్ ఎస్. వర్మ, అభయ్ చోప్రాలు దర్శకత్వ బాధ్యతలు పంచుకున్నారు.సీజన్ 2లో కూడా వెంకటేష్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించగా వారితో పాటు అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినో మోరియా వంటి ప్రముఖ తారాగణం కూడా ఈ సిరీస్‌లో భాగం అయ్యారు. ఈ స్టార్ కాస్టింగ్ తో రెండో సీజన్ మరింత ఆకర్షణీయంగా ఉండబోతోందని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది జూన్‌లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ ఉత్కంఠభరిత సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

## పరభాషా నటుడికి తెలుగులో మంచి పాపులారిటీ



కరోనా కాలంలో థియేటర్లు లేకపోవడంతో తెలుగు ఆడియన్స్ భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల సినిమాలనూ చూశారు. ఓటీటీ బాగా పుంజుకుంది కూడా అప్పుడే. ఆ టైమ్ లో అన్ని ఇండస్ట్రీల్లోకెల్లా ఎక్కువ లాభపడిన ఇండస్ట్రీ అంటే మలయాళ ఇండస్ట్రీనే. మాలీవుడ్ ఎంతో కాలంగా మంచి సినిమాలు తీస్తున్నప్పటికీ ఆ ఇండస్ట్రీకి దేశ వ్యాప్తంగా పేరొచ్చింది మాత్రం కరోనా పాండమిక్ తర్వాతే.మలయాళ సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన నేపథ్యంలో అక్కడి హీరోలు కొందరికి వేరే భాషల్లో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అలా మలయాళ హీరోలకు కొందరికి తెలుగులో కూడా మంచి గుర్తింపు లభించింది. వారిలో ముందు చెప్పుకోవాల్సింది టొవినో థామస్. ఓటీటీ సినిమాలతోనే టొవినోకి ఇక్కడ కూడా మంచి ఫాలోయింగ్ వచ్చింది.2018, ఏఆర్ఎం సినిమాలకు థియేటర్లలో కూడా మంచి ఆదరణ రావడానికి టొవినోకి ఓటీటీ ద్వారా వచ్చిన ఫాలోయింగ్, క్రేజే కారణం. కానీ ఈ మధ్య టొవినో క్రేజ్, మార్కెట్ కాస్త తగ్గింది. సరిగ్గా ఆ టైమ్ లోనే బాసిల్ జోసెఫ్ రంగంలోకి దిగి తెలుగులో తిరుగులేని ఫాలోయింగ్ ను దక్కించుకున్నాడు. మలయాళ హీరోగా బాసిల్ జోసెఫ్ కు తెలుగులో నెక్ట్స్ లెవెల్ క్రేజే ఉంది.అతను నటించిన జయ జయ జయహే, నూనాక్కుళి, సూక్ష్మదర్శిని, గురువాయూర్ అంబలనదాయిల్, ప్రవిన్‌కుడు షాపు సినిమాలతో పాటూ రీసెంట్ గా వచ్చిన పొన్ మ్యాన్ బాసిల్ ఫాలోయింగ్ ను తెలుగులో మరింత పెంచింది. ఇప్పుడు తాజాగా బాసిల్ నటించిన మరణ మాస్ సినిమాతో మరోసారి ఆడియన్స్ ను ఇంప్రెస్ చేస్తున్నాడు. బాసిల్ చేస్తున్న సినిమాలు, తన నటన తెలుగు ఆడియన్స్ కు బాగా నచ్చుతున్నాయి.బాసిల్ సినిమా వస్తుందంటే తెలుగు ఆడియన్స్ ఎగబడి చూడ్డానికి రెడీ అయిపోతున్నారు. అతను చేశాడంటే సినిమాలో ఏదో మంచి కంటెంట్ ఉండే ఉంటుందని మనోళ్లు ఫిక్స్ అయిపోయారు. కేవలం కామెడీ పాత్రలే కాకుండా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కూడా బాసిల్ భలే ఒదిగిపోతున్నాడు. ఇప్పటివరకు తన నుంచి వచ్చిన ప్రతీ సినిమా ఆడియన్స్ ను ఆకట్టుకున్నదే. ఒక్కమాటలో చెప్పాలంటే బాసిల్ ను తెలుగు ఓటీటీలో ఎదిగిన మలయాళ హీరోగా చెప్పొచ్చు. బాసిల్ జోసెఫ్ మంచి యాక్టరే కాదు అతను డైరెక్టర్ గా ఇప్పటివరకు తన నుంచి మూడు సినిమాలు కూడా వచ్చాయి. మొత్తానికి మల్టీ టాలెంటెడ్ బాసిల్ సొంత భాషతో పాటూ వేరే భాషలో కూడా మంచి పాపులారిటీని సొంతం చేసుకోవడం విశేషం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613